# యూరియా ఆగయా..

## నూకపల్లి సొసైటీకి 1,800 బస్తాలు

మల్యాల, జనవరి 24: జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని నూకపల్లి సహకార సంఘానికి 1,800 యూరియా బస్తాలు చేరాయి. మంగళవారం ఉదయం 450 యూరియా బస్తాలు రాగా, ఒక్కో రైతుకు రెండు బస్తాలు మాత్రమే ఇవ్వడంతో చాలామంది రైతులు నిరాశతో వెనుదిరిగారు. ఈ నేపథ్యంలో 'యూరియా పరేషాన్' శీర్షికన బుధవారం 'నమస్తే తెలంగాణ'లో కథనం ప్రచురితమైంది. దీంతో అధికారులు కదిలారు. బుధవారం ఉదయమే హుటాహుటిన మార్క్‌ఫెడ్ డీఎం దివ్యభారతి, డీఏవో సురేశ్‌కుమార్, జిల్లా సహకార అధికారి సత్యనారాయణ సొసైటీకి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. 4 లారీల్లో 1,800 బస్తాలను సహకార సంఘానికి పంపించారు. జిల్లా సహకార అధికారి సత్యనారాయణ దగ్గరుండి మరీ రైతులకు యూరియా పంపిణీ చేయించారు. సాయంత్రం వరకు 550 బస్తాలు రైతులకు విక్రయించగా 1,250 బస్తాలను అందుబాటులో ఉంచారు.



'నమస్తే తెలంగాణ' పేపర్‌ను పట్టుకొని సహకార సంఘం వద్ద రైతులకు యూరియా పంపిణీని పర్యవేక్షిస్తున్న జిల్లా సహకార అధికారి సత్యనారాయణ

నమస్తే ఎఫెక్ట్

### యాసంగి ఎరువులు సిద్ధం: డైరెక్టర్

హైదరాబాద్, జనవరి 24(నమస్తే తెలంగాణ): యాసంగి సీజన్‌కు అవసరమైన ఎరువులు సిద్ధంగా ఉంచామని వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి తెలిపారు. యూరియా కొరతపై 'యూరియా పరేషాన్' శీర్షికన నమస్తే తెలంగాణలో ప్రచురితమైన కథనంపై స్పందించిన డైరెక్టర్ ఈ మేరకు వివరణ ఇచ్చారు. ఈ సీజన్‌కు 19.24 లక్షల టన్నుల మేరకు వివిధ రకాల ఎరువులతో ప్రణాళికను సిద్ధం చేశామని, గ్రామీణ స్థాయి వరకు ఎరువులను చేరవేసినట్టు తెలిపారు. అన్ని స్థాయిల్లో ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను డైరెక్టర్ గోపి ఆదేశించారు. ఎక్కడ కూడా జీరో స్టాక్ ఉండొద్దని హెచ్చరించారు.

### సెర్ప్ ఉద్యోగులకు వేతనాలు జమ

హైదరాబాద్, జనవరి 24 (నమస్తే తెలంగాణ): నమస్తే తెలంగాణలో బుధవారం ప్రచురితమైన '23 తారీఖొచ్చినా జీతాలు పడలే' కథనానికి ప్రభుత్వం స్పందించింది. ఈ మేరకు అధికారులు ఆగమేఘాలపై రాష్ట్రంలోని సుమారు 5 వేల మంది గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఉద్యోగుల వేతనాలను సాయంత్రం నాటికి వారి ఖాతాల్లో జమ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులందరికీ మొదటి వారంలోనే వేతనాలు ఇచ్చామని చెప్పుకున్న ప్రభుత్వం వేలాది మంది సెర్ప్ ఉద్యోగుల జీతాల విడుదల విషయంలో జాప్యాన్ని నమస్తే తెలంగాణ వెలుగులోకి తీసుకొచ్చింది. దీంతో సాయంత్రంకల్లా ఉద్యోగుల ఫోన్లకు బ్యాంకుల నుంచి వేతనాలు జమ అయిన మేసేజ్‌లు వచ్చాయి. ఉద్యోగులకు రూ.19 కోట్ల వరకు వేతనాలు రూపంలో చెల్లించినట్టు సమాచారం.

## రంగసముద్రం చెరువును పరిరక్షించండి

- కలెక్టర్‌కు గిరికొత్తపల్లి రైతు సంక్షేమ సంఘం వినతి

రంగారెడ్డి, జనవరి 24 (నమస్తే తెలంగాణ): రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం గిరికొత్తపల్లిలోని రంగసముద్రం చెరువును పరిరక్షించాలని ప్రభుత్వానికి వినతులు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే ముఖ్యమంత్రి కార్యాలయంలో, ప్రజాభవన్‌లోని ప్రజావాణిలో రైతు సంఘం నేతలు ఫిర్యాదులు చేయగా.. బుధవారం రైతు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రంగారెడ్డి కలెక్టరేట్‌లో వినతిపత్రాన్ని అందజేశారు. చెరువు ఆక్రమణలకు గురికావడంతో భూగర్భజలాలు అడుగంటి ఈ ప్రాంత రైతాంగం సాగు పరంగా ఇబ్బందులు పడుతున్నదని రైతు సంక్షేమ సంఘం నేతలు ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు.

### ఎంపీ సురేశ్‌రెడ్డిని కలిసిన టిబెట్ బృందం

హైదరాబాద్, జనవరి 24 (నమస్తే తెలంగాణ): బీఆర్‌ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్డిని టిబెట్ ప్రతినిధి బృందం కలిసింది. బుధవారం తెలంగాణ భవన్‌లో ఎంపీతో టిబెట్‌కు చెందిన ఎంపీలు అటూక్ టిస్టేన్, టెసిరింగ్ యంగ్‌చెన్, దొండూప్ టాస్మి సమావేశమయ్యారు. ఇరుదేశాల మధ్య సంబంధాలను మరింత పెంపొందించుకోవాల్సిన అవసరం ఉన్నదని ఈ సందర్భంగా టిబెట్ బృందం అభిప్రాయపడింది.

### సీఎం ఇంటి వద్ద ఆర్టీసీ సస్పెండెడ్ ఉద్యోగుల నిరసన



వివిధ కారణాలతో సస్పెండైన 1,500 మంది టీఎస్‌ఆర్టీసీ ఉద్యోగులు బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి నివాసం వద్ద నిరసనకు దిగారు. తమను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సదరు ఉద్యోగులు పెద్ద ఎత్తున హైదరాబాద్‌కు తరలివచ్చి జూబ్లీహిల్స్‌లోని రేవంత్‌రెడ్డి నివాసం వద్ద నిరసన తెలిపారు. అయితే పోలీసులు వారిని అడ్డుకున్నారు. సీఎంను కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు ముగ్గురికి అనుమతి ఇచ్చారు. – హైదరాబాద్, నమస్తే తెలంగాణ

# రైతుబంధు సగం మందికే

- ఇప్పటివరకు వచ్చింది 2 ఎకరాలకే
- పంపిణీ చేసింది రూ.2 వేల కోట్లు
- ఇంకా ఇవ్వాల్సింది 5,600 కోట్లు
- ఆశగా ఎదురుచూస్తున్న రైతులు
- మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలపై ఫైర్

హైదరాబాద్/కరీంనగర్, జనవరి 24 (నమస్తే తెలంగాణ): యాసంగి రైతుబంధు పెట్టుబడి సాయం పంపిణీ అయోమయంగా మారింది. ఎన్ని ఎకరాల వరకు రైతుబంధు నిధులు చెల్లించారో, ఎంతమంది రైతుల ఖాతాల్లో జమ చేశారో తెలియని పరిస్థితి నెలకొన్నది. ఇప్పటివరకు రెండెకరాల వరకు భూమి ఉన్న రైతులకు మాత్రమే రైతుబంధు జమైనట్టు తెలిసింది. ఇందులో కూడా ఎకరం భూమి గల కొందరు రైతులకు పెట్టుబడి సాయం అందలేదు. ఈ యాసంగిలో 69 లక్షల మంది రైతులకు రూ.7,600 కోట్ల పెట్టుబడి సాయం పంపిణీ చేయాల్సి ఉన్నది. ప్రభుత్వం ఇప్పటివరకు 35 లక్షల మంది రైతులకు సుమారు రూ.2 వేల కోట్లు మాత్రమే పంపిణీ చేసినట్టు తెలిసింది. ఈ లెక్కన ఇంకా దాదాపు 34 లక్షల మంది రైతులు యాసంగి పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్నారు. వీరికి ఇంకా సుమారు రూ.5,600 కోట్లు పంపిణీ చేయాల్సి ఉన్నది. ఇప్పటికే యాసంగి సాగు తుది దశకు చేరుకుంటున్నది. అయినప్పటికీ, రైతుబంధు సాయం అందకపోవడంతో రైతులు పెట్టుబడికి డబ్బులు దొరక్క ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతుబంధు నిధుల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు.



### రైతుబంధు పైసలు కోసం ఎదురు జూత్తున్న

"నాకు మా మల్లాపూర్ పొలిమేరల నాలుగెకరాల జాగ ఉన్నది. కేసీఆర్ సర్కారు ఏటా రూ.40 వేల రైతుబంధు ఇచ్చింది. కలుపు, కైకిళ్లు, మందులు తెచ్చుకునేవాన్ని. రేవంత్‌రెడ్డి వచ్చినంక రెండు ఎకరాలు ఉన్న రైతులకే రైతుబంధు వేసింరు అంటున్రు. మందులు తేవడానికి పైసల్లేక ఇబ్బంది పడుతున్నా. - ముష్కరి శంకర్, మల్లాపూర్, జగిత్యాల జిల్లా



### మూడు ఎకరాలకు ఇంకా రాలేదు

"నాకు మూడు ఎకరాల భూమి ఉన్నది. కొంత నువ్వు, ఆవ, వేసిన. మరికొంత పొలం సాగు చేస్తున్నా. కేసీఆర్ సర్కారు ఏటా రెండుసార్లు రూ.15 వేల చొప్పున రూ.30 వేలు నా ఖాతాలో జమ చేసింది. ఇప్పుడు నాట్లు వేసి పది రోజులైంది. నా ఖాతాలో రైతుబంధు పైసలు పడలేదు. అదికారులను అడిగితే ఎప్పుడొస్తయో చెప్పడం లేదు. - క్యాతం సురేశ్‌రెడ్డి, మల్లాపూర్, జగిత్యాల జిల్లా

#### కరీంనగర్‌లో 37.31% భూమికే రైతుబంధు

నాట్లు వేసుకొని పెట్టుబడి సాయం కోసం రైతులు ఎదురుచూస్తుండగా.. మంత్రులు మాత్రం ఇష్టానుసారం నోరుపారేసుకుంటున్నారు. 'రైతు బంధు రాలేదన్నోళ్లను చెప్పుతో కొట్టండి' అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంగళవారం చేసిన వ్యాఖ్యలు రైతుల్లో మరింత ఆగ్రహం తెప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కరీంనగర్ జిల్లాలో రైతుబంధుపై 'నమస్తే తెలంగాణ' క్షేత్రస్థాయి పరిశీలన చేయగా ఆసక్తికర విషయాలు వెలుగుచూశాయి. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో 7,11,575 మందికి పెట్టుబడి సాయం కింద రూ.642.86 కోట్లు అందించాలి. కానీ, ఈ నెల 22వ తేదీ వరకు 4,68,656 మందికి రూ.239.91 కోట్ల సాయాన్ని అందించారు. ఇంకా 2,42,919 మందికి రూ.402.96 కోట్లు ఇవ్వాల్సి ఉన్నది. రైతుల సంఖ్య పరంగా మొత్తం రైతుల్లో 65.86% మందికి ఇచ్చినట్టుగా కనిపిస్తున్నప్పటికీ, విస్తీర్ణపరంగా చూస్తే 37.31 శాతానికే అందింది. ఇంకా సాగుచేసిన 62.68% భూములకు పెట్టుబడి సాయం అందాల్సి ఉన్నది. వాస్తవాలు ఇలా ఉంటే రైతులపై మంత్రులు నోరుపారేసుకోవడం విమర్శలకు తావిస్తున్నది. మరోవైపు కౌలురైతులకు పెట్టుబడి సాయం ఊసే లేదు.



### ఇంతకాలం పెట్టుబడి సాయం తిప్పలు లేవు

నాకు 3 ఎకరాల భూమి ఉన్నది. వరి నాటేసి 20 రోజులైంది. ఇప్పటి వరకు రైతుబంధు పడలేదు. రేపు మాపు అంటున్నారే తప్ప ఇవ్వడం లేదు. కేసీఆర్ సమయానికి రైతుబంధు ఇచ్చిండు. ఏ ఇబ్బంది లేకుండే. ఇప్పుడు డబ్బులు రాక ఇబ్బంది పడుతున్నా. అక్కడింత ఇక్కడింత జమజేసిన డబ్బులతో విత్తనాలు కొని, పొలం దున్ని, నాట్లేసిన. ఇప్పుడు మందులు జల్లడానికి డబ్బుల్లేవు. ఈ కష్టం మా ఊళ్లో సానా మంది పడుతున్నరు. డబ్బులు ఎప్పుడత్తయి అని అడిగితే ఎవరూ చెప్తలేరు.

- నిమ్మ మాణిక్యం, రైతు, పెగడపల్లి, జగిత్యాల జిల్లా

### ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రైతుబంధు పరిస్థితి ఇది

| జిల్లా | మొత్తం రైతుల సంఖ్య | ఇవ్వాల్సింది | అందిన రైతులు | వచ్చిన మొత్తం | రాని రైతులు | రావాల్సింది |
|---|---|---|---|---|---|---|
| పెద్దపల్లి | 1,33,936 | 114.03 కోట్లు | 1,01,922 | 69.18 కోట్లు | 32,014 | 44.85 కోట్లు |
| జగిత్యాల | 2,39,818 | 214.32 కోట్లు | 1,54,562 | 69.18కోట్లు | 85,256 | 145.14 కోట్లు |
| కరీంనగర్ | 2,03,096 | 182.01 కోట్లు | 1,28,026 | 59.11 కోట్లు | 75,070 | 122.91కోట్లు |
| సిరిసిల్ల | 1,34,725 | 132.50 కోట్లు | 84,146 | 42.44 కోట్లు | 50,579 | 90.06 కోట్లు |
| మొత్తం | 7,11,575 | 642.86 కోట్లు | 4,68,656 | 239.91 కోట్లు | 2,42,919 | 402.96 కోట్లు |



సిద్దిపేట జిల్లా బెజ్జంకి క్రాసింగ్ స్టేజీ వద్ద రాజీవ్ రహదారిపై ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

## ఇథనాల్ ఫ్యాక్టరీ మాకొద్దు

### రద్దు చేయాలని బెజ్జంకిలో రాస్తారోకో

బెజ్జంకి, జనవరి 24: సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామశివారులో నిర్మించే ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గుగ్గిళ్ల, తిమ్మయ్యపల్లి గ్రామస్థులు బుధవారం బెజ్జంకి క్రాసింగ్ స్టేజీ వద్ద రాజీవ్ రహదారిపై రాస్తారోకో చేశారు. దీంతో రోడ్డుకు ఇరువైపులా వందలాది వాహనాలు నిలిచిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ ఫ్యాక్టరీతో గ్రామాలకు పర్యావరణ ముప్పు ఉన్నదని, ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఫ్యాక్టరీ అనుమతి రద్దు చేసి గ్రామాలను కాపాడాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కలెక్టర్ వచ్చి తమకు స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోలీసులు జోక్యం చేసుకొని రాస్తారోకోను విరమింపజేశారు. ఆందోళనలో ప్రజలతోపాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వికారాబాద్‌లో నేవీ రాడార్ స్టేషన్

మొదటిపేజీ తరువాయి...

ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నది. పర్యావరణ అనుమతులు, క్లియరెన్స్ వచ్చినప్పటికీ భూముల కేటాయింపు ముందుకు సాగలేదు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ ప్రాజెక్టుకు అడ్డంకులన్నీ తొలగిపోయాయి. కమోడోర్ కార్తీక్ శంకర్, సర్కిల్ డీఈవో రోహిత్ భూపతి, కెప్టెన్ సందీప్‌దాస్ బుధవారం సీఎంను కలిశారు. ఈ సందర్భంగా వికారాబాద్ డీఎఫ్‌వో, నావల్ కమాండ్ ఏజెన్సీ అధికారులు అటవీ భూముల బదిలీ ఒప్పందంపై సంతకాలు చేశారు. 1174 హెక్టార్ల అటవీ భూమిని నేవీకి అప్పగించారు. ఇక్కడ నేవీ స్టేషన్‌తో పాటు ఏర్పడే టౌన్‌షిప్‌లో స్కూళ్లు, హాస్పిటళ్లు, బ్యాంకులు, మార్కెట్లు ఉంటాయి. ఈ నేవీ యూనిట్‌లో 600 మంది నావికాదళంతో పాటు సాధారణ పౌరులు ఉంటారు. 2,500 నుంచి 3,000 మంది ఈ టౌన్‌షిప్‌లో నివసిస్తారు. ఈ ప్రాజెక్టులో భాగంగానే దామగుండం రిజర్వ్ ఫారెస్ట్ చుట్టూ దాదాపు 27 కిలోమీటర్ల రోడ్డు నిర్మిస్తారు. 2027లో ఈ కొత్త వీఎల్‌ఎఫ్ సెంటర్ పూర్తి కానున్నది. నౌకలు, జలాంతర్గాములతో సంభాషించేందుకు వీలుగా నావికాదళం ఈ స్టేషన్‌ను ఉపయోగిస్తుంది.

### కేసీఆర్ కోలుకోవాలని కాంబోడియాలో ప్రార్థనలు

హైదరాబాద్, జనవరి 24 (నమస్తే తెలంగాణ) : భారత రాష్ట్ర సమితి (బీఆర్‌ఎస్) అధినేత, మాజీ సీఎం కే చంద్రశేఖర్ రావు త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని పార్టీ ఓయూ నేత కరాటే రాజు నాయక్ ఆకాంక్షించారు. ఈ మేరకు కాంబోడియాలోని ఆంగ్‌కోర్‌వాట్ గుడిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆంగ్‌కోర్ వాట్ గుడి ప్రపంచంలోని అతి పెద్ద హిందూ ఆలయంగా గుర్తింపు పొందిన విషయం తెలిసిందే.

## 26న 'జాగృతి' రౌండ్‌టేబుల్ సమావేశం

### అన్ని రాజకీయ పార్టీలకు ఆహ్వానాలు

హైదరాబాద్ , జనవరి 24 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహం ఏర్పాటు చేయాలనే అంశంపై ఈ నెల 26న భారత జాగృతి ఆధ్వర్యంలో మాసబ్‌ట్యాంక్‌లోని ఖాజా మాన్షన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం జరుగనున్నది. భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనాలని బీఆర్‌ఎస్‌తోపాటు కాంగ్రెస్, బీజేపీ ఇతర రాజకీయ పార్టీల నాయకులను జాగృతి నేతలు ఆహ్వానించారు. సమావేశంలో మేధావులు, రచయితలు, కవులు, కళాకారులు, ప్రొఫెసర్లు పాల్గొననున్నారు.

#### 28న మధ్యప్రదేశ్‌కు ఎమ్మెల్సీ కవిత


బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ నెల 28న మధ్యప్రదేశ్‌లో పర్యటించనున్నారు. మధ్యప్రదేశ్ ఓబీసీ హక్కుల ఫ్రంట్ వ్యవస్థాపకుడు, ప్రముఖ బీసీ నేత దామోదర్‌సింగ్‌యాదవ్ తలపెట్టిన 'పీడిత్ అధికార్ యాత్ర'ను దాతియా పట్టణంలో కవిత ప్రారంభిస్తారు.

గ్యాస్ట్రో ఇంటర్‌స్టైనల్ బ్లీడింగ్‌కు

## హెమోస్ప్రేతో చెక్

- ఏఐజీ చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 24 (నమస్తే తెలంగాణ): హెమోస్ప్రే పద్ధతితో అప్పర్ జీఐ రక్తస్రావాన్ని అరికట్టవచ్చని ఏఐజీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ డీ నాగేశ్వర్‌రెడ్డి చెప్పారు. కేవలం పది నిమిషాల్లోనే శరీరంలో అంతర్గతంగా జరిగే రక్తస్రావాన్ని నిలిపివేసి రోగి ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా ఈ పద్ధతిని ఏఐజీలో ప్రవేశపెట్టినట్టు వెల్లడించారు. దవాఖానలో ఏర్పాటుచేసిన సమావేశంలో హెమోస్ప్రే పద్ధతిని మీడియాకు వివరించారు. ఎండోస్కోపిక్ విధానంలోనే హెమోస్ప్రే అనే పద్ధతి ఒక విప్లవాత్మకమైన మార్పు అని చెప్పారు. హెమోస్ప్రే పద్ధతి రోగి ప్రాణాలు రక్షించడంతోపాటు ఆరోగ్య సంరక్షణలో గేమ్‌ఛేంజర్‌గా పనిచేస్తుందని తెలిపారు. దేశలోనే తొలిసారిగా ఏఐజీలో డాక్టర్ మోహన్‌రామ్‌చందానితో కలిసి లివర్ సిరోసిస్‌తో బాధపడుతున్న 49 ఏండ్ల రోగికి ఈ విధానంతో చికిత్స అందించినట్టు డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి తెలిపారు. సదరు రోగిలో నలుపు రంగుతో కూడిన మల విసర్జన లక్షణాలు కనిపించడంతో అతడి కడుపులో రక్తస్రావం జరుగుతున్నట్టు గుర్తించామని, హెమోస్ప్రే పద్ధతిలో చికిత్స అందించామని తెలిపారు.




కెనరా బ్యాంక్ केनरा बैंक Canara Bank

భారత ప్రభుత్వ రంగ సంస్థ | भारत सरकार का उपक्रम | A Government of India Undertaking

Together We Can

31 డిసెంబర్ 2023 నాడు ముగిసిన త్రైమాసిక / తొమ్మిది నెలలు కాలానికి (స్వతంత్ర / ఏకీకృత) ఆడిట్ చేయబడని (సమీక్షించబడిన) ఆర్థిక ఫలితాలు

Canara ai1 Retail | ai1 CORPORATE | Canara WhatsApp Banking 90760 30001

- ప్రపంచవ్యాప్త వ్యాపారం ₹22,13,360 కోట్లు 9.87% వృద్ధి
- స్థూల అడ్వాన్సులు ₹9,50,430 కోట్లు 11.69% వృద్ధి
- నికర లాభం ₹3,656 కోట్లు 26.86% వృద్ధి
- నికర వడ్డీ ఆదాయం ₹9,417 కోట్లు 9.50% వృద్ధి
- ఈక్విటీపై రాబడి 21.95% 357 బిపిఎస్ పైకి
- ఆస్తుల పై రాబడి 1.01% 25 బిపిఎస్ పైకి
- పరపతి వ్యయం 0.97% 24 బిపిఎస్ క్రిందకి
- పి సి ఆర్ 89.01% 269 బిపిఎస్ పైకి
- స్థూల నిరర్థక ఆస్తులు 4.39% 150 బిపిఎస్ క్రిందకి
- నికర నిరర్థక ఆస్తులు 1.32% 64 బిపిఎస్ క్రిందకి

Y-o-Y

(₹ కోట్లలో)

| క్ర. సం. | వివరములు | స్వతంత్ర: 31.12.2023 న ముగిసిన త్రైమాసికం (ఆడిట్ కాని) | స్వతంత్ర: 31.12.2022 న ముగిసిన త్రైమాసికం (ఆడిట్ కాని) | స్వతంత్ర: 31.12.2023 న ముగిసిన తొమ్మిది నెలలు (ఆడిట్ కాని) | స్వతంత్ర: 31.12.2022 న ముగిసిన తొమ్మిది నెలలు (ఆడిట్ కాని) | స్వతంత్ర: 31.03.2023 న ముగిసిన సంవత్సరం (ఆడిట్ చేయబడినది) | ఏకీకృత: 31.12.2023 న ముగిసిన త్రైమాసికం (ఆడిట్ కాని) | ఏకీకృత: 31.12.2022 న ముగిసిన త్రైమాసికం (ఆడిట్ కాని) | ఏకీకృత: 31.12.2023 న ముగిసిన తొమ్మిది నెలలు (ఆడిట్ కాని) | ఏకీకృత: 31.12.2022 న ముగిసిన తొమ్మిది నెలలు (ఆడిట్ కాని) | ఏకీకృత: 31.03.2023 న ముగిసిన సంవత్సరం (ఆడిట్ చేయబడినది) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | నిర్వహణల నుండి మొత్తం ఆదాయం (నికర) | 32,333.93 | 26,217.86 | 93,629.19 | 74,502.01 | 1,03,186.98 | 35,630.18 | 28,338.08 | 1,01,780.80 | 79,435.72 | 1,11,209.76 |
| 2. | నికర లాభం / (నష్టం) (పన్ను, అసాధారణమైన మరియు / లేదా అసాధారణ అంశాల ముందు) | 4,906.62 | 3,830.86 | 14,799.34 | 10,015.71 | 14,173.00 | 5,008.59 | 3,885.85 | 15,039.50 | 10,197.93 | 14,426.66 |
| 3. | పన్నుకు ముందు నికర లాభం / (నష్టం). (అసాధారణమైన మరియు / లేదా అసాధారణ అంశాల తర్వాత) | 4,906.62 | 3,830.86 | 14,799.34 | 10,015.71 | 14,173.00 | 5,008.59 | 3,885.85 | 15,039.50 | 10,197.93 | 14,426.66 |
| 4. | పన్నుకు తరువాత నికర లాభం / (నష్టం) - (అసాధారణమైన మరియు / లేదా అసాధారణ అంశాల తర్వాత) | 3,656.12 | 2,881.52 | 10,797.10 | 7,429.02 | 10,603.76 | 3,790.21 | 3,032.92 | 11,326.81 | 7,918.24 | 11,254.75 |
| 5. | ఆ కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం [ఆ కాలానికి లాభం / (నష్టం) కలిగియున్నది (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)] | వివరణ 2 చూడండి | వివరణ 2 చూడండి | వివరణ 2 చూడండి | వివరణ 2 చూడండి | వివరణ 2 చూడండి | వివరణ 2 చూడండి | వివరణ 2 చూడండి | వివరణ 2 చూడండి | వివరణ 2 చూడండి | వివరణ 2 చూడండి |
| 6. | చెల్లించిన ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 1,814.13 | 1,814.13 | 1,814.13 | 1,814.13 | 1,814.13 | 1,814.13 | 1,814.13 | 1,814.13 | 1,814.13 | 1,814.13 |
| 7. | రిజర్వ్స్ (రివాల్యుయేషన్ రిజర్వ్ మినహా) | | | | | 64,318.01 | | | | | 68,750.39 |
| 8. | సెక్యూరిటీస్ ప్రీమియం అకౌంట్ | 13,919.01 | 13,919.01 | 13,919.01 | 13,919.01 | 13,919.01 | 13,983.85 | 13,983.85 | 13,983.85 | 13,983.85 | 13,983.85 |
| 9. | నికర విలువ | 70,893.01 | 58,695.78 | 70,893.01 | 58,695.78 | 60,195.34 | 75,691.28 | 62,928.74 | 75,691.28 | 62,928.74 | 64,556.51 |
| 10. | పెయిడ్ అప్ డెట్ క్యాపిటల్/ అవుట్ స్టాండింగ్ డెట్ | 42,139.10 | 30,736.10 | 42,139.10 | 30,736.10 | 30,736.10 | | | | | |
| 11. | మిగిలి ఉన్న రిడీమబుల్ ప్రిఫరెన్స్ షేర్లు | - | - | - | - | - | | | | | |
| 12. | డెట్ ఈక్విటీ రేషియో | 0.59 | 0.52 | 0.59 | 0.52 | 0.51 | | | | | |
| 13. | ఒక్కో షేర్‌కి సంపాదన (ఒక్కొక్కటి రూ. 10/-) (కొనసాగించబడుతున్న మరియు నిలిపివేసిన కార్యకలాపాల కోసం) | | | | | | | | | | |
| | 1. బేసిక్ | 20.15 | 15.88 | 59.52 | 40.95 | 58.45 | 20.89 | 16.72 | 62.44 | 43.65 | 62.04 |
| | 2. డైల్యూటెడ్ | 20.15 | 15.88 | 59.52 | 40.95 | 58.45 | 20.89 | 16.72 | 62.44 | 43.65 | 62.04 |
| 14. | క్యాపిటల్ రెడెంప్షన్ రిజర్వు | - | - | - | - | - | - | - | - | - | - |
| 15. | డిబెంచర్ రెడెంప్షన్ రిజర్వు | - | - | - | - | - | - | - | - | - | - |
| 16. | డెట్ సర్వీస్ కవరేజ్ రేషియో | వర్తించదు | వర్తించదు | వర్తించదు | వర్తించదు | వర్తించదు | వర్తించదు | వర్తించదు | వర్తించదు | వర్తించదు | వర్తించదు |
| 17. | ఇంటరెస్ట్ సర్వీస్ కవరేజ్ రేషియో | వర్తించదు | వర్తించదు | వర్తించదు | వర్తించదు | వర్తించదు | వర్తించదు | వర్తించదు | వర్తించదు | వర్తించదు | వర్తించదు |

వివరణ:

1. 2015, సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్లు మరియు కావలిసిన వాటిని తెలియజేయుట) నియమావళులలోని నియమావళి 33 మరియు నియమావళి 52 కింద స్టాక్ ఎక్స్ఛేంజెస్‌తో త్రైమాసిక / తొమ్మిది నెలలు ఆర్థిక ఫలితాలు యొక్క సవివరమైన నమూనా నుంచి పై సమాచారం గ్రహించబడింది. త్రైమాసిక / తొమ్మిది నెలలు ఆర్థిక ఫలితాలు యొక్క సవివరమైన పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజెస్ యొక్క వెబ్‌సైట్లలో (BSE: www.bseindia.com మరియు NSE: www.nseindia.com) మరియు బ్యాంక్ వెబ్‌సైట్‌లో (www.canarabank.com) లభించును.
2. మొత్తం సమగ్ర ఆదాయం మరియు ఇతర సమగ్ర ఆదాయానికి సంబంధించిన సమాచారం Ind AS ఇంకనూ బ్యాంకుకు వర్తించనందున ఇవ్వబడలేదు.

స్థలం: బెంగళూరు
తేదీ: 25.01.2024

భవేంద్ర కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ | హర్దీప్ సింగ్ అహ్లూవాలియా, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ | అశోక్ చంద్ర, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ | దేబాషిష్ ముఖర్జీ, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ | కె సత్యనారాయణ రాజు, ఎమ్‌డి & సిఇఓ

www.canarabank.com | 1 Bank Number 1800 1030